**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.09-08-2021.**

# విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 64 మంది పోలీసు సిబ్బంది మరియు అధికారులకు నగదు రివార్డులు

***కోవిడ్ వ్యాప్తి నియంత్రణలో పోలీస్ శాఖకు తోడ్పాటును అందించిన వైద్యులకు సత్కారం***

***పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రివార్డులు :***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు సంబంధించి అలాగే వివిధ కేసుల్లో నేరపరిశోదన, నేరస్థుల గుర్తింపు మరియు అరెస్ట్ విషయాల్లో అలాగే కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణ సందర్భంగా విధి నిర్వహణలో మెరుగైన పనితీరు ప్రదర్శించి ప్రతిభ చూపిన 64 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు హోంగార్డులకు ది.09.08.2021వ తేదీన పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు నగదు రివార్డులను అందించి అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు నగదు రివార్డులు అందుకున్న పోలీసు సిబ్బంది మరియు అధికారులు ప్రోత్సహించి, ఇదే స్ఫూర్తితో మునుముందు విజయవాడ పోలీసు గౌరవప్రతిష్టలు ఇనుమడింపజేసేలా మరింత చురుగ్గా, నిబద్దతో విధులు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది.

***వైద్యులకు సత్కారం :***

కోవిడ్ వైరస్ వ్యాప్తి నియంత్రణలో భాగంగా పోలీస్ సిబ్బంది, అధికారులు మరియు వారి కుటుంబాలకు వ్యాక్సినేషన్ సమయంలో, కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహణ సందర్భంగా, అదే విధంగా కరోనా బారినపడిన పోలీసులకు ఉచిత వైద్య సహాయం అందించి పోలీస్ శాఖకు సహకారం అందించిన వైద్యులు డా.నరేంద్ర రెడ్డి, డా.ఆకాష్ మరియు డా.విజయ్‌కుమార్‌లను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. గారు శాలువాతో సత్కరించడం జరిగింది. ది.09.08.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులను శాలువాతో సన్మానించి, వారికి జ్ఞాపికలను అందించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

పై కార్యక్రమాల్లో లా &ఆర్డర్-1 డిసిపి శ్రీ వి.హర్షవర్ధనరాజు, అడ్మిన్ డిసిపి శ్రీమతి డి.మేరీ ప్రశాంతి, టాస్క్‌ఫోర్స్ ఏడిసిపి శ్రీ కె.వి.శ్రీనివాసరావు, క్రైమ్ ఏడిసిపి శ్రీ ఎం.ఎస్.సి. బోస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్ ఏడిసిపి శ్రీ సి.హెచ్.లక్ష్మీపతి మరియు ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --